TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

**విలేఖరులు కావలెను...**

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 87 | గురువారం14-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

# దేశంలో అత్యంత శక్తివంతమైన లీడర్లు వీరే..




**న్యూఢిల్లీ :** దేశంలో అత్యంత శక్తివంతమైన రాజకీయగా నాయకుడిగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉన్నట్లు వార్తా ఛానెల్ ఇండియా టుడే ప్రకటించింది. ప్రధాని మోదీ తర్వాతి స్థానాల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్ సంఘ చాలక్ మోహన్ భాగవత్, హెూంమంత్రి అమిత్‌షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, చంద్రబాబు నాయుడు ఉన్నట్లు వెల్లడించింది..ఈ మేరకు ఇండియా టుడే 2024 పొలిటికల్ పవర్ లిస్ట్.. దేశంల అత్యంత శక్తివంతమైన నాయకుల పేర్లను పంచుకుంది..

ప్రధాని మోదీ తర్వాతి స్థానాల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్ సంఘ చాలక్ మోహన్ భాగవత్, హెూంమంత్రి అమిత్‌షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఉన్నారు.. ఆ తర్వాత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోని అత్యంత శక్తిమంత నాయకుల్లో ఐదో స్థానంలో నిలిచారు.. ఇంకా ముఖ్యమంత్రుల్లో అగ్రస్థానంలో ఉన్నారు.. 2024లో దేశంలో ఉన్న రాజకీయ పరిస్థితులు, నాయకుల పనితీరు ఆధారంగా వారి శక్తిసామర్థ్యాలను అంచనా వేసింది. ప్రధాని మోదీ వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా ఎన్నికై.. 60 ఏళ్ల రికార్డును తిరగరాశారు. నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి గెలిచిన తొలి ప్రధానిగా ఆయన రికార్డులకెక్కారు. అంతేకాకుండా, ఒకవైపు అమెరికాతో.. మరోవైపు రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయెల్ అధినేతలతో ఏకకాలంలో స్నేహసంబంధాలు కొనసాగిస్తూ భారత ఆర్థిక వ్యవస్థను 4 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లారంటూ విశ్లేషించింది.
ఈ మేరకు ఇండియా టుడే 2024 పొలిటికల్ పవర్ లిస్ట్.. దేశంల అత్యంత శక్తివంతమైన నాయకుల పేర్లను పంచుకుంది.. ప్రధాని మోదీ తర్వాతి స్థానాల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్ సంఘ చాలక్ మోహన్ భాగవత్, హెూంమంత్రి అమిత్‌షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఉన్నారు..
ఆ తర్వాత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోని అత్యంత శక్తిమంత నాయకుల్లో ఐదో స్థానంలో నిలిచారు.. ఇంకా ముఖ్యమంత్రుల్లో అగ్రస్థానంలో ఉన్నారు.. 2024లో దేశంలో ఉన్న రాజకీయ పరిస్థితులు, నాయకుల పనితీరు ఆధారంగా వారి శక్తిసామర్థ్యాలను అంచనా వేసింది. ప్రధాని మోదీ వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా ఎన్నికై.. 60 ఏళ్ల రికార్డును తిరగరాశారు. నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి గెలిచిన తొలి ప్రధానిగా ఆయన రికార్డులకెక్కారు. అంతేకాకుండా, ఒకవైపు అమెరికాతో.. మరోవైపు రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయెల్ అధినేతలతో ఏకకాలంలో స్నేహసంబంధాలు కొనసాగిస్తూ భారత ఆర్థిక వ్యవస్థను 4 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లారంటూ విశ్లేషించింది.
రెండో స్థానంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్ సంఘ చాలక్ మోహన్ భాగవత్ నిలిచారు.. బిజెపి

మిగతా 2లో

# బుల్డోజర్ చర్యలపై సుప్రీంకోర్టు సీరియస్..

- నోటీసు ఇవ్వకుండా కూల్చివేతలు చేయవద్దని ఆదేశాలు
- బుల్డోజర్ న్యాయంపై దేశవ్యాప్తంగా చర్చ
- నిర్మాణాల కూల్చివేతకు 15 రోజుల ముందు నోటీసులు ఇవ్వాల్సిందేనన్న సుప్రీంకోర్టు
- నోటీసులను రిజిస్టర్డ్ పోస్టులో పంపడంతోపాటు నిర్మాణం వెలుపల అంటించాలని ఆదేశాలు
- నిర్మాణాలను ఎందుకు కూల్చివేస్తున్నదీ స్పష్టమైన కారణం తెలపాలన్న ధర్మాసనం
- రాజ్యాంగ పరిరక్షణకు పౌర హక్కుల పరిరక్షణ చాలా అవసరమని స్పష్టీకరణ
- రూల్ ఆఫ్ లాను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు



**న్యూఢిల్లీ:** బుల్డోజర్ చర్యలపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ సుప్రీంకోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీచేసింది. కూల్చివేతకు 15 రోజుల ముందు భవన యజమానికి నోటీసులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ విషయంలో మార్గదర్శకాలు పాటించాల్సిందేనని పేర్కొంది. రిజిస్టర్ పోస్టులో నోటీసులు పంపడంతో పాటు నిర్మాణం వెలుపల నోటీసులు అంటించాలని తెలిపింది.ఆ నిర్మాణాన్ని ఎందుకు కూల్చేస్తున్నదీ స్పష్టమైన కారణం తెలపాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొంది. కూల్చివేతను వీడియో తీయాలని ఆదేశించింది. ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. రాజ్యాంగ పరిరక్షణకు పౌర హక్కుల పరిరక్షణ చాలా అవసరమని పేర్కొన్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం.. ఏకపక్ష చర్యకు వ్యతిరేకంగా చట్ట నియమాలు తప్పనిసరని, చట్టపరమైన ప్రక్రియ అటువంటి చర్యను క్షమించదని స్పష్టం చేసింది. ఒక సామాన్య పౌరుడి ఇంటి నిర్మాణంలో

మిగతా 2లో

# దాడులకు పాల్పడితే పీడీ యాక్ట్ ప్రయోగం : మంత్రి కోమటిరెడ్డి



- ఫార్మా భూముల సేకరణ ఆపేది లేదు
- అడ్డుపడితే ఊరుకునేది లేదు
- అరెస్ట్ కాకుండా ఉండేందుకే కేటీఆర్ ఢిల్లీలో ప్రదక్షిణలు
- మీడియా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెల్లడి
- కేటీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు ఫోన్ రికార్డింగ్ ఉంది: లగచర్ల ఘటనపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- నిందితుడు సురేశ్‌తో మాజీ ఎమ్మెల్యే 42 సార్లు మాట్లాడినట్లు తెలిసిందన్న మంత్రి
- ఈ ఘటన వెనుక ఎంత పెద్దవాళ్లు ఉన్నా ఉపేక్షించేది లేదన్న మంత్రి
- కలెక్టర్ మీద దాడికి పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరిక

**హైదరాబాద్:** దాడులకు పాల్పడితే పీడీ యాక్టు నమోదు చేయడానికి వెనకాడమని రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తేల్చి చెప్పారు. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన కలెక్టర్ పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కలెక్టర్ పై జరిగిన దాడి విషయంలో కేసీఆర్ స్పందించాలన్నారు.. ఈ విషయంలో కేసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. హైదరాబాద్ లో ఆయన ఇవాళ మీడియాతో మాట్లాడుతూదాడి కేసులో పోలీసుల విచారణ కొనసాగుతోందన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి.. దీని వెనక కేటీఆర్, మాజీ ఎంఎల్ఏ లు ఇంకా ఎంత పెద్ద వారున్నా వదిలిపెట్టమన్నారు. జైల్ కు వెళ్తే సానుభూతి కోసం చిల్లర రాజకీయాలకు బీఆర్ఎస్, కేటీఆర్ పాల్పడుతున్నారని తెలిపారు. ఫోన్ టాపింగ్ కేసులో ఎవరినీ వదిలిపెట్టమన్నారు. చట్ట ప్రకారం అందరూ శిక్ష అనుభవిస్తారని తెలిపారు. మల్లన్న సాగర్ నిర్మాణం కోసం దళితులు, బీసీలపై కేసులు పెట్టించిందన్నారు. జైల్ కు వెళ్ళకుండా రక్షణ కోసమే కేటీఆర్ ఢిల్లీకి వెళ్లినట్లు తెలుస్తోందన్నారు. ఫార్మా సిటీ భూముల సేకరణను ఎవరు అడ్డుకున్నా తొక్కుకుంటూ స్వాధీనం చేసుకుంటామని తేల్చి చెప్పారు.. దాడులకు పాల్పడితే పీడీ యాక్టు నమోదు చేయడానికి

మిగతా 2లో



# కలెక్టర్‌పై దాడి వెనుక ఎవరున్నారో గుర్తించి చర్యలు తీసుకుంటాం: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకు వచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శ
- నిందితులను మీడియా ముందు ప్రవేశపెడతామన్న మంత్రి
- రైతుల పేరుతో కొంతమంది దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆగ్రహం

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై లగచర్లలో జరిగిన దాడి ఘటన వెనుక ఎవరు ఉన్నారో గుర్తించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇలాంటి ఘటనల ద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... దాడి ఘటనకు సంబంధించి నిందితులను మీడియా ముందు ప్రవేశపెడతామన్నారు. రైతుల పేరుతో కొంతమంది గులాబీ ముసుగు వేసుకొని దౌర్జన్యానికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఈ ఘటన వెనుక ఎవరు ఉన్నారో బయటకు రావాల్సి ఉందన్నారు. వికారాబాద్ ఘటన వెనుక ఉన్నది ఎవరో త్వరలో తేల్చుతామన్నారు. ప్రజలకు మంచి చేద్దామని తాము భావిస్తే బద్నాం చేయాలనుకోవడం దారుణమన్నారు.

# బతుకమ్మ కుంటలో ఇక కూల్చివేతలు చేపట్టబోం: హైడ్రా చీఫ్

- అంబర్ పేటలో రంగనాథ్ పర్యటన
- బతుకమ్మ కుంట పునరుద్ధరణపై స్థానికులతో చర్చ
- 16 ఎకరాల కుంట ప్రస్తుతం 5 ఎకరాలకు కుచించుకుపోయిందని వ్యాఖ్య







# రెండేళ్లలో ట్రైబల్ యూనివర్సిటీని పూర్తిచేస్తాం: లోకేశ్

- విభజన చట్టంలో పెండింగ్‌లో ఉన్న విద్యాసంస్థలపై బుచ్చయ్య చౌదరి, బోండా ఉమ ప్రశ్నలు
- వివరంగా సమాధానమిచ్చిన మంత్రి నారా లోకేశ్
- 2019లో నిర్ణయించిన స్థలంలోనే సెంట్రల్ వర్సిటీని పూర్తిచేస్తామని హామీ
- తమకు పేరొస్తుందన్న ఉద్దేశంతోనే గత ప్రభుత్వం స్థలం మార్చిందని విమర్శ

# ఆ వివాదాస్పద అంశాల జోలికి వెళ్లదలుచుకోలేదు: ప్రియాంక గాంధీ

- వయనాడ్‌లో పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న ప్రియాంక గాంధీ
- ప్రజలు తనకు అవకాశం ఇస్తారని భావిస్తున్నానన్న ప్రియాంక గాంధీ
- కొండచరియలు విరిగిపడితే కేంద్రం సాయంపై మీడియా ప్రతినిధి ప్రశ్న
- స్పందించేందుకు నిరాకరించిన ప్రియాంక గాంధీ




# ప్రశ్నిస్తే.. అక్రమ అరెస్టులతో బెదిరిస్తున్నారు : కెటిఆర్



# ఏజెన్సీ వైద్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తాం

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) నవంబర్ 13 :**ఏజెన్సీ వైద్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్థానిక ప్రజలకు అందుతున్న వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆయన అన్నారు తాను కొత్తగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టానని, జిల్లా పట్ల పూర్తి అవగాహనతో వైద్య ఆరోగ్యశాఖను ముందుకు నడిపిస్తానని తెలిపారు జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు, లేబరేటరీ సెంటర్లు విధిగా నేమ్ బోర్డులు ప్రదర్శించాలని సూచించారు నిబంధనలు ఉల్లంఘించి ప్రైవేటు వైద్యులు ఇష్టానుసారంగా మెడిసిన్ ను రోగులకు ఇస్తున్నట్లు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. నేడు జిల్లాలో పర్యటించనున్న కేంద్ర రాష్ట్ర మంత్రుల కార్యక్రమానికి వైద్య శాఖ నుంచి ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు రానున్న మినీ మేడారం జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని చెప్పారు అంతేకాకుండా 2026 లో జరగబోయే మేడారం మహా జాతరకు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటు న్నామని చెప్పారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది కొరతపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తో సంప్రదించి ఖాళీలను భర్తీ చేయడానికి కృషి చేస్తానని చెప్పారు ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ కార్యాలయం హెల్ప్ డెస్క్ ఇన్చార్జి దూడ బోయిన రవి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సెక్రటరీ లేరు.. స్పెషల్ ఆఫీసర్ రారు.. పంచాయతీ కార్యాలయానికి తాళం



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 13 :**స్పెషల్ ఆఫీసర్ రారు.. సెక్రటరీ లేక గ్రామపంచాయతీ తెరవడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కన్నాయిగూడెం మండల కేంద్రంలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. పంచాయితీకి తాళం వేసిన దృశ్యా న్ని కెమెరాలో చిక్కింది. పర్యవేక్షణ లోపంతో సిబ్బంది కూడా సక్రమంగా పనిచేయడం లేదన్న ఆరోపణ బలంగా వినిపిస్తోంది. గ్రామంలో పారిశుధ్యం, వీధిలైట్లు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోయి మురికి కాలువలను సకాలంలో శుభ్రం చేయడం లేదు. దీంతో దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.వీధి దీపాలు సరిగా వెలగక పోవడంతో ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక ప్రజలు భయంతో నడవాల్సి వస్తోంది. కార్యదర్శి ప్రత్యేక అధికారి లేక కార్యాలయం తెరవక పోవడంతో జనన మరియు మరణ ధృవీకరణ పత్రాలు కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# దాసరి రాహుల్ ప్రదీప్ గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

## అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మోగిన శుభోదయ కాలనీ



**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 13 :** ప్రసన్న నిలయం శుభోదయ కాలనీ లో ఉదయం 10 గంటలకు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నాలుగో ఫ్లోర్లో ఘనంగా జరిగింది. ఆంధ్రప్రభ దినపత్రిక కూకట్ పల్లి ఇన్చార్జ్ దాసరి రాహుల్ ప్రదీప్ గురు స్వామి ఏడవ సారి మాల ధారణ , ఏడవ పడి సందర్భంగా కుటుంబ సమేతంగా అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమాన్ని సభాపతి పవన్ కుమార్ శర్మ పూజారి కరకములతో మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. భజన కార్యక్రమం ఆర్ కె రాజు ఆధ్వర్యంలో జరగగా, సన్నిదాన స్వాములు తెల్ల హరికృష్ణ గురు స్వామి, క్రాంతి గద స్వామి, గురు చరణ్ కత్తి స్వామి, రాజు కన్నె స్వామి, ధనుంజయ్ చారి గురు స్వాములు రవీందర్ రెడ్డి స్వామిలు అందరూ కలిసి పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేర్లింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ ఆరెకేపూడి గాంధీ, హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాస రావు, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతుల రాజేంద్ర పటేల్, ఆంధ్రప్రభ దినపత్రిక రీజియన్ మేనేజర్ పసునూరి రమేష్, హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్, స్వాములు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తోటి పాత్రికేయ మిత్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి వారి పూజా, భజన కార్యక్రమాన్ని వీక్షించి, అనంతరం అన్న ప్రసాదాన్ని స్వీకరించి ఆ అయ్యప్ప స్వామి కృపాకటాక్షకాలకు పాత్రులైనారు.

# మనుషులే కాదు... జంతువులు కూడా దేవుడిని వేసుకుంటాయి

### అలాంటి దృశ్యం....కెమెరా కళ్ళకు చిక్కింది

### శివలింగానికి ఓ శివయ్య నా మాట

### వినయ్యా.... అని మొక్కుతున్న వానరం



**హైదరాబాద్ ( మన వెలుగు ) నవంబర్ 13 :** కీసరగుట్టలో రామలింగేశ్వరస్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న శివలింగానికి ఓ వానరం మొక్కింది. సోమవారం స్వామి దర్శనానంతరం భక్తులు ఆలయానికి ఎదురుగా ఉన్న శివలింగాలకు పూజలు చేసి అలంకరిం చారు. ఆ సమయంలో ఓ వానరం తన్మయత్వంతో శివలింగానికి మొక్కడం భక్తులను ఆకర్షించింది. పక్కనే కొబ్బరి చిప్పలున్నా కోతి చేష్టలు చేయకుండా దండంపె డుతున్న ఈ ఆసక్తికర దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ దుస్థితి



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 13 :**ములుగు కూరగాయల మార్కెట్ పరిస్థితి అద్వాన్నంగా తయారై అగమ్య గోచర పరిస్థితిలో కొట్టుమిట్టు ఆడుతుందనుటలో సందేహం లేదు . ఈ కూరగాయల మార్కెట్ చాలా లోపలిగా ఉండడం వలన, మెయిన్ బజార్ కిరువైపులా పై కూరగాయలు పెట్టి అమ్మడం వలన అక్కడికి ఎవరూ పోయి కొనక ఉన్న కూరగాయలు మురిగిపోయి అప్పుల ఊబిలో నుండి బయటికి రాలేదా కిటకిట లు ఆడుతున్నారు అనుటలోసందేహం లేదు. ఆ మార్కెట్లో అనువైన ప్రదేశంలోకి మార్చి అందరూ ఒక దగ్గర కూర్చుని అమ్ముకునేటట్లు చూడాలని గతంలో అనేకసార్లు ములుగు జిల్లాకు చెందిన మినిస్టర్ సీతక్క వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అధికారులకు సైతం ఈ విషయం వివరించడం జరిగింది అయినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. ఇప్పటికైనా అమ్మకం దారులపై దయవుంచి వారి సమస్యను అర్థం చేసుకొని న్యాయం చేయగలరని కూరగాయల యూనియన్ నాయకులు సలీమ్ ,సంతోష్ కోరుతున్నారు.


# ఈ నెల 16న కళాశాల బహిష్కరణ, కలెక్టరేట్ ముట్టడి

### జగిత్యాల బిసి సంక్షేమ సంఘం డిమాండ్



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 13 :**జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారా యణ మాట్లాడుతూ, ఈ నెల16 వ తేదీన రాష్ట్ర వ్యాప్తం గా విద్యార్థులు కళాశాలలను బహిష్కరించి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ ఆఫీసులలో, ఆర్ డి ఓ, ఎమ్మార్వో కార్యాలయాలను ముట్టడిస్తారని హెచ్చరించారు. ఫీజుల బకాయిలు 4000 కోట్లు, పెరిగిన నిత్యావసరాల వస్తువుల ధరలకు అనుగుణంగా విద్యార్థుల స్కాలర్ షిప్ లు 5,500 నుంచి 20 వేలకు పెంచుతూ నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నప్పటికీ, ఇంతవరకు స్కాలర్ షిప్ లకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే ఇవ్వాలని, మరియు రాష్ట్రంలోని గురుకులాలు అభివృద్ధి చేయాలని, విద్యార్థులకు రావాల్సిన 7,850 కోట్ల బకాయిలను విడుదల చేసి గురుకులాలు గురుకుల పాఠశాలలలో పిల్లలు చచ్చిపోతున్న ప్రభుత్వం స్పందించ కపోవడం,ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రుల పిల్లలు చచ్చిపోతే ఇలానే మౌనంగా ఉంటారా అని ధ్వజమెత్తారు.


# టిప్పర్ లారీ బోల్తా పడి డ్రైవర్ మృతి





**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 13 :**నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల దగ్గర రోడ్డుపై అదుపు తప్పి ట్రిప్పర్ బోల్తా పడడంతో బుధవారం మధ్యాహ్నం మండలంలోని తరోడ గ్రామానికి చెందిన ట్రిప్పర్ డ్రైవర్ ఆల్తాప్ (38) అక్కడికక్కడే మృతి చెందారు. అదుపు తప్పి జాతీయ రహదారి ప్రక్కన ఉన్న డ్రైనేజీ, పుట్ పాత్ డీ కోనటంతో ట్రిప్పర్ బోల్తాపడింది. ఆ ట్రిప్పర్ డ్రైవర్ పైన పడింది. ట్రిప్పర్ కింద డ్రైవర్ ఇరుకపోయి అక్కడిక్కడే డ్రైవర్ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సిఐ మల్లేష్ , పోలీస్ సిబ్బందితో ఘటన స్థలాన్నికి హుటాహుటిన చేరుకున్నారు. జేసిబి తెప్పించి టిప్పర్ ను బయటకు తీసే ప్రయత్నం చేసినప్పటికీ మృతదేహం బయటకు తీయటానికి సాధ్య పడలేదు. దీంతో జాతీయ రహదారి నిర్మిస్తున్న అనుష కన్స్ట్రక్షన్ కంపేనీ ప్రతినిధులు ఘటన స్థలాన్నికి చేరుకున్నారు. మరో జెసిపి తెప్పించి టిప్పర్ బయటకు తీసే ప్రయత్నం చేసినప్పటికీ సాధ్య పడలేదు. దీన్ని గమనించిన విలేకరులు, సిఐ, వెంటనే అనుష కన్స్ట్రక్షన్ కంపెనీ మేనేజర్ విష్ణువర్ధన్ రేడ్డి తో ఫోన్ లో మాట్లాడారు. వెంటనే హైడ్రాలిక్ క్రేన్ తెప్పించాలని కోరారు. వెంటనే స్పందించిన మేనేజర్ నిజామాబాద్ జిల్లా నవపేట్ మండలంలో కొనసాగుతున్న జాతీయ రహదారి పనుల వద్ద ఉన్న క్రేన్ ను వెంటనే ఘటన స్థలానికి రప్పించారు. హైడ్రాలిక్ క్రేన్ సాయంతో టిప్పర్ ను పైకి లేపి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహాన్ని భైంసా కు పోస్ట్ మార్టం నిమిత్తం తరిలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎన్ఎస్ యుఐ ఆధార్ వేయంలో కొవ్వొత్తులు ర్యాలీ



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 13 :** బాసర మండలం ఎన్ ఎస్ యు ఐ ఆదాయంలో ట్రిబుల్ ఐటీ లో జరిగిన ఘటనల పై బుధవారం శాంతియుతంగా ర్యాలీ శారద హై స్కూల్ నుంచి శివాజీ చౌక్ వరకు తీయడం జరుగుతుందనీ సుద్దల గంగా ప్రసాద్ మంగళవారం తెలిపారు ట్రిబుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బందిపై పడిన వేటుపై ఆ తర్వాత విద్యార్థిని శాంతి ప్రియ గుర్తు చేసుకుని కొవ్వొత్తులు నిరసన ప్రదర్శన చేస్తామన్నారు

# పాము కాటుతో మహిళా మృతి



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 13 :**కుబీర్ మండలంలో పాము కాటుతో మహిళా మృతి చెందిన ఘటన బుధవారం కుబీర్ మండలంలో చోటు చేసుకుంది స్థానికులు వివరాల ప్రకారం మండల కేంద్రనికి చెందిన బొడ్డు బొడ్డు తీసేందుకు చేనికి వెళ్ళింది పత్తి తీస్తున్న క్రమంలో పాము కాటు వేటుగా గమనించిన తోటి కూలీలు హుటా హుటిన ఆసుపత్రికి తరలిం చడంగా మార్గమధ్యంలో ఆమె మృతి చెందినట్లు తెలిపారు


# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు ధ్వంసం



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 13 :**తానూర్ మండలంలోని షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దంసమై ఘటన మంగళవారం రాత్రి తాండూరు మండల కేంద్రంలోని చోటుచేసుకుంది స్థానికులు జరిపిన వివరాల ప్రకారం పవర్ వందన ఇంట్లో మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు గ్యాస్ సిలిండర్ కు మంటలు వ్యాపించడంతో స్థానికులు గ్యాస్ ఏజెన్సీ వారికి సమాచారం అందించగా హుటాహుటిన చేరుకున్న సిబ్బంది బయటకు తీసి మంటలు ఆర్పేశారు ఆస్తి నష్టం వివరాలు తెలియాల్సి ఉంది

# బాసర ఇద్దరు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు అరెస్ట్

## జిల్లా డా,ఎస్పీ జానకి షర్మిల



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 13 :**బాసర ట్రిబుల్ ఐటీ విద్యార్థిని సోమవారం ఆత్మహత్య చేసుకున్న విషయరా వీధితమే కాగా విద్యార్థిని ఆత్మహత్యలు నిర్వహిస్తూ ఏబీవీపీ నాయకులు ట్రిబుల్ ఐటీ లోకి వెల్లడించడానికి ప్రయత్నించారు అక్కడ సెక్యూరిటీ గార్డులు ఏబీవీపీ నాయకుల మధ్య ఘర్షణ జరుగగా పలువురు ఏబీవీపీ నాయకులకు గాయాల్లో అయ్యాయి దీంతో పేరు వర్గాల పై కేసు నమోదు చేసి ఇద్దరు సెక్యూ రిటీ గార్డులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ డా , జానకి షర్మిల మంగళవారం మీడియా సమావేశంలో తెలిపారు.

# దొడ్డు వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలి





### రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

### రుణమాఫీ అమలు చేయాలి

### రేవంత్ రెడ్డి పాలనపై ధ్వజమెత్తిన బిఆర్ఎస్ లీడర్లు

**జగిత్యాల బ్యూరో ( మన వెలుగు ) నవంబర్ 13 :**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తన సొంత నియోజకవర్గమైన కోరుట్ల నుండి జగిత్యాలకు పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎంఎల్ఏ సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలతో అధికారంలోకి వచ్చి హామీలు తీర్చకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా దేశానికి వెన్నుముకలా ఉన్న రైతులను లేనిపోని హామీలతో మోసం చేస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. రైతులందరికి రుణమాఫీ, దొడ్డు వడ్లకు 500 అధికంగా ఇవ్వాలని, రైతుబంధు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 11 నెలల కాలంలో రైతుల కోసం మొట్టమొదటిసారిగా పాదయాత్ర చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఈ పాదయాత్ర ద్వారా రైతులకు న్యాయం జరిగే వరకూ ప్రతి నియోజకవర్గ పరిధిలో పాదయాత్రలు జరపాలని టిఆర్ఎస్ నాయకులను కోరారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. నలుగురికి అన్నం పెట్టే రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం రైతు లను నట్టింట కూర్చోబెడుతుందని సకాలంలో రైతులకు అందవలసిన రుణమాఫీ పంట పెట్టుబడి సాయం చేస్తే పాదయాత్రలు నిరసనలు ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. పొలంలో ఉండవలసిన రైతు రోడ్లపై వ్యవసాయ మనుగడ కొరకు ఎందుకు పోరాడుతాడని ప్రశ్నించారు ఇకనైనా ముఖ్యమంత్రి రైతులను అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ పాదయాత్రలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పాటు మాజీ వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, ధర్మపురి మాజీ శాసనసభ్యులు



కొప్పుల ఈశ్వర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ తుల.ఉమ,తాజా మాజీ జగిత్యాల జిల్లా జెడ్పీ చైర్మన్ ద్యావ.వసంత, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

# అయోధ్య నాథ్ రామయ్యకు అండగా ఉందాం



### శాస్త్రి పురం ఆలయాన్ని కాపాడుకుందాం

**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 13 :**ఏకశిలా రూపుడై శంకు చక్ర గదా ధారియై అనంత పద్మనాభుడిగా మరియు సీతారామ చంద్రులవారీగా సకుటుంబ సపరివారంగా దర్శనమిచ్చే ఏకశిలా క్షేత్రము మన శాస్త్రి పురం అయోధ్య నాథ్ మందిరం. ఇటువంటి ప్రత్యేకమైన ఆలయం కేవలం భారతదేశంలో నాలుగు స్థానాలలో ఉండటం అటువంటి క్షేత్రం మన భాగ్యనగరం సమీపంలో శంషాబాద్, ఆరంగర్ సమీపంలో శాస్త్రి పురంలో ఉండటం మన పూర్వజన్మ సుకృతం. కానీ ఇటువంటి మహత్తరమైన క్షేత్రము నేడు పూజలకు నోచుకోకుండా ఉండటం చాలా బాధాకరం. ఇప్పుడిప్పుడే ధాత్రుత ఫౌండేషన్ యువత సహకారంతో ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఆలయంలో నిత్య పూజలు జరగక పోవడానికి కారణం ఈ ప్రాంతం మొత్తము ముస్లింల కుటుంబాలతో నిండి ఉండటం. కావున ఆలయానికి పునర్ వైభవం రావాలన్న ఆలయంలో నిత్య పూజలు జరగాలన్న పరిసర ప్రాంతాల్లో ఉన్న హిందూ బంధువులందరూ సకుటుంబ సపరివారంగా ఆలయాన్ని సందర్శించటం ద్వారా ఆలయానికి మరింత శక్తిని చేకూర్చిన వారం అవుతాము. కావున ఇంతటి విశేషమైన ప్రాముఖ్యత కలిగిన ఏకశిలా అయోధ్యనాద్ రామయ్యను దర్శించుకుందాం.. ఆలయాన్ని కాపాడుకుందాం అని అన్నారు.

# వ్యవసాయ మహిళా కూలీలకు మెరుగైన వైద్యం అందించాలి

### వైద్యులను ఆదేశించిన ఎమ్మెల్యే

### అందుబాటులో లేకున్నా ఆపదలో అప్రమత్తమైన ఎమ్మెల్యే సతీమణి

### స్థానిక నాయకులతో బాధితులను ఆదుకున్న కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 13 :**వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండల పరిధిలోని భూత్కూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ మహిళా కూలీలు... కూలీ పనుల నిమిత్తం కౌకుంట్ల మండలం వెంకంపల్లి గ్రామంలోని పత్తి కూలి పనులకు ప్రైవేట్ వాహనంలో వెళ్తుండగా కొత్తకోట మండలం కనిమెట్ట వద్ద జాతీయ రహదారి 44 పై ప్రమాదవశత్తు వాహనం టైర్ పగిలి ప్రమాదానికి గురైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి స్పందించి వెంటనే జిఎంఆర్ స్థానిక కాంగ్రెస్ నాయకులను అప్రమత్తం చేస్తూ జిల్లా ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం డాక్టర్లను ఆదేశించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత బాధితులను పరమర్శించేందుకు ఆస్పత్రికి వెళ్లేలా సూచించి బాధితులకు మనోధైర్యం అందించాలని పేర్కొన్నారు. కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకుల వనపర్తి జిల్లా ఆసుపత్రికి చేరుకొని బాధితులను పర్యవేక్షిస్తూ.. జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ తో మాట్లాడి గాయపడ్డ కూలీలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గాయాల పాలైన మహిళా కూలీలను ఎమ్మెల్యే సతీమణి కవిత పరామర్శించి, అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం నియోజకవర్గంలోని కొత్తకోట మండలం పామాపురం కాంగ్రెస్ నాయకులు మరణం పట్ల సంతాపం తెలియజేస్తూ మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర



ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత , మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు , మండల అధ్యక్షులు బీచుపల్లి యాదవ్, మాజీ చర్లపల్లి సర్పంచ్ శేఖర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోజూ 3 వాల్‌నట్స్‌ను తింటే చాలు..

# 100 ఏళ్లు ఆరోగ్యంగా జీవిస్తారు..!

మనం ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఎలాంటి ఆహారాలను తినాలని చాలా మంది సందేహిస్తుంటారు. పోషకాలు వేటిల్లో ఎక్కువగా ఉంటాయి అని వెదుకుతుంటారు. అయితే పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారాల్లో వాల్ నట్స్ ఒకటి. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగు పడుతుంది. వాల్ నట్స్‌లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ ఈ నట్స్‌లో అధికంగా ఉంటాయి. అందువల్ల వాల్ నట్స్‌ను కనీసం రోజుకు 3 తిన్నా చాలు, మనకు పోషణ లభిస్తుంది. వాల్ నట్స్‌ను రోజూ తినడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.వాల్ నట్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. దీంతో రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె జబ్బులు రావు. వాల్ నట్స్‌లో డీహెచ్ఏ అనే సమ్మేళనం సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల ఇది మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. రోజూ ఈ నట్స్‌ను తినడం వల్ల మెదడు యాక్టివ్‌గా మారి ఉత్సాహంగా ఉంటుంది. చిన్నారులు అయితే చదువుల్లో రాణిస్తారు. తెలివితేటలు పెరుగుతాయి.వాల్ నట్స్‌ను తినడం వల్ల ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. అధిక బరువు ఉన్నవారికి ఇది మేలు చేస్తుంది. దీంతో బరువు నియంత్రణలో ఉంటుంది. అధికంగా బరువు ఉన్నవారు, బరువు తగ్గాలని చూస్తున్నవారు కచ్చితంగా వాల్ నట్స్‌ను రోజూ తింటే ప్రయోజనం పొందవచ్చు. వాల్ నట్స్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీంతో రోజూ సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. వాల్ నట్స్‌ను తినడం వల్ల పేగుల్లో మంచి బాక్టీరియా పెరుగుతుంది. దీంతో రోగ నిరోధక శక్తి మెరుగు పడుతుంది. అలాగే మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది.



వాల్ నట్స్ గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. అందువల్ల షుగర్ ఉన్నవారు ఈ నట్స్‌ను నిర్భయంగా తినవచ్చు. వీటిని తింటే ఇన్సులిన్ గ్రాహక శక్తి పెరుగుతుంది. దీంతో బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారికి వాల్ నట్స్ గొప్ప వరమనే చెప్పవచ్చు. రోజూ వీటిని తింటే డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. వాల్ నట్స్‌లో మెగ్నిషియం, ఫాస్ఫరస్, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. వాల్ నట్స్‌ను తరచూ తినడం వల్ల ఎముకల సాంద్రత పెరుగుతుంది. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. కనుక ఎముకలు బలహీనంగా ఉన్నవారు వాల్ నట్స్‌ను రోజూ తినాలి. ఇలా వాల్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.

# బాసర వద్ద ప్రశాంత వాతావరణం

### జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 13 :**ట్రిబుల్ ఐటి బాసర వద్ద ప్రశాంత వాతావరణం ఉందని జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిల తెలిపారు.విద్యార్థులు మిడ్ టర్మ్ పరీక్షలకు హాజరయ్యారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఎస్పీ వెల్లడించారు. భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించి, సోషల్ మీడియా ఆపద్ధర్మ ప్రచారా లను నిరసించారు. జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిల ఐఐఐటీ బాసరను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, క్యాంపస్‌లో ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొన్నదని తెలిపారు. విద్యార్థులు మిడ్ టర్మ్ పరీక్షలకు హాజరయ్యారని, ఏ రకమైన అవాంచనీయ సంఘటనలు జరగలేదని పేర్కొన్నారు. భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, స్థానిక అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. సోషల్ మీడియా లో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకుండా, ప్రజలు సమర్థంగా వ్యవహరించాలని ఆమె కోరారు.ఈ సందర్భనలో ఎస్పీతో పాటు, అవినాష్ కుమార్ ఐపిఎస్, ఏఎస్పీ భైంసా, మల్లేష్ ఇన్స్పెక్టర్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో

# సిలిండర్ గ్యాస్ లీకేజ్



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 13 :**కేంద్రంలోని శాంతినగర్ మండల ప్రాథమిక పాఠశాల బుధవారం వంట గదిలో సిలిండర్ గ్యాస్ పైప్ లీక్ కావడంతో గదిలో మంటలు వ్యాపించాయి, దీంతో అప్రమత్తమై నా ఉపాధ్యాయులు, సిబ్బంది అగ్ని మాపాక సిబ్బందికి సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వేశారు ఇందులో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు తెలిపారు

# మున్సిపల్ కార్యాలయంలో

# ఏసీబీ అధికారులు దాడులు



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 13 :** కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏసీబి అధికారులు దాడులు బుధవారం కలకాలం రేపింది మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఇంచార్జ్ రెవెన్యూ ఆఫీసర్ షాకీర్ ఖాన్ బిల్ కలెక్టర్ నుంచి రూ, 15 వేళ్ళతో ఏసిబి అధికారులకు పట్టుబడ్డాడు భారత్ అనే వ్యక్తి తన సర్వే బుక్కు లో సర్వేను నమోదు చేయాలని షాకీర్ ను త్వరగా లంచం అడగడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించారు


# విద్యార్థి మృతికి ఆరుపాలైన వారికి

# కఠినంగా శిక్షించాలి




**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 13 :**బాసర అర్జీయూకేటీ పట్టణం వారిని ఎన్.ఎస్.యు.ఐ మండలం అధ్యక్షుడు శశి కుమార్ అన్నారు బుధవారం మండలంలోని ఆయన మీడియాలో మాట్లాడుతూ టియుసి రెండవ సంవత్సరం చదువుతున్న స్వాతిప్రియ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆనే మృతికి అర్హులైన వారి శిక్షించాలని కోరారు అనేది ఆత్మహత్య లేదా ఇంకా ఏదైనా కారణాలు ఉన్నాయా అనే దర్యాప్తు జరిపించాలి అన్నారు.

# సైనసైటిస్‌కు స్వస్తి



**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో ప్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

**లక్షణాలు** : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మొయిటల్, యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. **అక్యూట్ సైనసైటిస్**
2. **సబ్ అక్యూట్ సైనసైటిస్**
3. **క్రానిక్ సైనసైటిస్**

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

**కారణమేంటి?**

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

**చికిత్స:** అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
- తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
- శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
- శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
- ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
- టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



## వయసును మరిపించి.. దీర్ఘాయువుకు బాటలు పరిచి..!


శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, పోషకాల గనిగా పేరొందిన మష్రూమ్స్ ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. మష్రూమ్స్‌లో ఔషధ గుణాలు పుష్కలంగా లభిస్తుండటంతో ఇవి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆహారంగా పేరొందాయి. వయసు మీదపడటం ద్వారా వచ్చే లక్షణాలను దీటుగా నిలువరించి వృద్ధాప్యాన్ని జాప్యం చేయడంలో మష్రూమ్స్ కీలకంగా పనిచేస్తాయని చెబుతున్నారు.ఏజింగ్‌కు అడ్డుకట్ట వేసి ఆరోగ్యానికి మేలు చేకూర్చే యాంటీఆక్సిడెంట్స్ వీటిలో లభిస్తాయి. వీటిని తరచూ తీసుకుంటే దీర్ఘాయువు చేకూరడంతో పాటు ఆరోగ్యంగా వయసు మీరే ప్రక్రియకు తోడ్పాటు అందిస్తాయి. రీషీ మష్రూమ్స్ అనే వెరైటీ పుట్టగొడుగులు ఆరోగ్యం, దీర్ఘాయువును అందిస్తుంది. అందుకే వీటిని దశాబ్ధాలుగా చైనా వైద్య ప్రక్రియల్లో వినియోగిస్తున్నారు.మష్రూమ్స్‌లో దీర్ఘాయువును ప్రేరేపించే ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, వాపు ప్రక్రియను నివారిస్తాయని 2021లో న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. మష్రూమ్స్ బీపీని తగ్గించడంతో పాటు మధుమేహ నియంత్రణ, కొవ్వును తగ్గించడం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రేవుల ఆరోగ్యాన్ని కాపాడటం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు ఉపకరిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## చిన్న పిల్లల్లో ఇమ్యూనిటీ పెరగాలంటే ఏం చేయాలి?



పెద్దలైనా, పిల్లలైనా వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండాలి. అప్పుడే ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉంటారు. అయితే, పసిపిల్లలకు ఇమ్యూన్ సెల్స్ తల్లి పాల ద్వారా వస్తాయి. అలాగే, వయసుకు తగిన వ్యాక్సిన్లు వేయిస్తుంటే, చాలా రకాల ఇన్ఫెక్షన్ల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. అలాగే పోషకాహారం అందించడం ద్వారా కూడా ఇమ్యూనిటీ పెరుగుతుంది. తల్లి పాలలోని కొలోస్ట్రమ్ పిల్లల్లో ఇమ్యూనిటీని పెంచుతుంది. పుట్టినప్పటి నుంచీ కనీసం ఆరు నెలలపాటు తల్లి పాలు తాగితే వాళ్ల రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు చెప్తున్నాయి.ఖనిజ లవణాలన్నిటిలోకి జింక్ పిల్లల ఇమ్యూనిటీ సిస్టమ్‌పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఇది బీన్స్, నట్స్ వంటి ప్రొటీన్ ఫుడ్స్‌లో పుష్కలం.తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాలను పాడవకుండా కాపాడుతాయి. వ్యాధుల బారినుంచి రక్షిస్తాయి. బెర్రీస్, బ్రొకోలీ, పాలకూర, ఆవాల ఆకులు (మస్టర్డ్ లీవ్స్) మొదలైన వాటిలో యాంటీ ఆక్సిడెంట్స్ చాలా ఉంటాయి.గట్ హెల్త్ కూడా చాలా ముఖ్యం. జీర్ణ వ్యవస్థ పనితీరు బాగుంటేనే ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరగాలన్నా, పేగు మార్గాలు దృఢంగా ఉండాలన్నా ప్రోబయాటిక్స్ పుష్కలంగా ఉండే ఆహారం పిల్లలకు ఇవ్వాలి. రోజూ పెరుగుతోపాటు ఒక పండు కచ్చితంగా పెట్టాలి. కొంచెం పెద్ద పిల్లలైతే పెరుగులో క్యారెట్, కీరా తరుగు వేసి ఇస్తే ఇష్టంగా తింటారు. పిల్లలకు రోజూ 10 నుంచి 14 గంటల నిద్ర అవసరం. అది కూడా మధ్యలో ఎలాంటి ఆటంకం లేకుండా ఉండాలి. రాత్రి నిద్ర పుచ్చే ముందు గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయించడం, లైట్‌గా మసాజ్ చేయడం, కొంతసేపు పుస్తకం చదివించడం వంటివి చేయాలి. సరిపడా నిద్రపోయే పిల్లలు అంత త్వరగా ఇన్ఫెక్షన్ల బారిన పడరు. యాంటీ బయాటిక్స్ త్వరగా పని చేస్తాయన్న మాట నిజమే. అయినా సరే, వాటికి దూరంగా ఉండాలి. ఎందుకంటే, అవి శరీరంలోని మంచి బ్యాక్టీరియాను పూర్తిగా తొలగిస్తాయి. దానివల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

## నైట్ షిఫ్ట్ చేస్తున్నారా? ఆరోగ్యం కోసం కచ్చితంగా పాటించాల్సిన రూల్స్ ఇవే!!



**చాలామంది ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రాత్రిళ్లు పని చేస్తూ ఉంటారు. ఇక నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇప్పుడు తెలుసుకుందాం. నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్ర ఆపుకోవటానికి ఏది పడితే అది తినటం, తాగటం చేస్తుంటారు. కానీ అది మంచిది కాదు. అర్థరాత్రి దాటిన తర్వాత నిద్ర వస్తుందని కాఫీలు, టీలు తాగకూడదు . దీంతో ఉదయం నిద్ర పోవడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అంతేకాదు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు ఎక్కువగా తాగాలి . మజ్జిగ, జావా ఇలాంటివి తీసుకోవాలి. దీంతో శరీరం అలసి పోకుండా ఉంటుంది. నైట్ డ్యూటీ చేసే వాళ్ళు రాత్రివేళ మసాలాలు, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కార్బోహైడ్రేడ్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు తినకూడదు. ఒకవేళ రాత్రి సమయంలో తినాలి అనుకుంటే డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, సలాడ్స్ వంటివి తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.**

హరిహర వీరమల్లు షూటింగ్ లో భారీ అగ్నిప్రమాదం...

ఉదయం, సాయంత్రం కాసేపైనా వ్యాయామం యోగా వంటివి చేస్తే శారీరక, మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉండదు.మద్యపానం అస్సలు మంచిది కాదు. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు మద్యం సేవిస్తే పని సరిగా చేయలేక ఒత్తిడితో ఇబ్బంది పడతారు.కాబట్టి జాగ్రత్త. ప్రతిరోజూ కాసేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. శరీరానికి ఎండ తగలకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. ఇక నైట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్రపోయే సమయాన్ని విభజించుకోవాలి. వాళ్ళు నిద్ర పోవాలి ఉదయం పూట నాలుగు గంటలు, మళ్లీ డ్యూటీ సమయానికి ముందు మరో రెండు మూడు గంటలు నిద్ర పోవాలి. నిద్ర పోవడానికి వీలుగా ఇంట్లో బెడ్ రూమ్ సిద్ధం చేసుకొని, కుటుంబ సభ్యులకు సహకరించవలసిందిగా ముందే చెప్పి పెట్టుకోవాలి. నిద్ర సమయంలో సెల్ ఫోన్ మ్యూట్ పెట్టుకుంటే మంచిది. రాత్రివేళ డ్యూటీ చేసే వాళ్ళు ఇంట్లో పనులు చేయడానికి కూడా నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించుకోవాలి. పక్కాగా షెడ్యూల్ చేసుకోవాలి.మధుమేహం, హైబీపీ ఉన్నవారు ఆరోగ్య విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మందులు వేసుకోవాలి. శరీరంలో ఏ చిన్న మార్పు కనిపించినా వైద్యుల్ని సంప్రదించి వైద్యుల సూచన ప్రకారం మందులు వాడాలి.

# గురువారం షిరిడీ సాయిబాబును ఇలా పూజించి చూడండి..
# అనుగ్రహంతో కష్ట, నష్టాలు దూరం అవుతాయి..

షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు.గురువారం సాయిబాబా ఆరాధనకు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. అందుకే సాయిబాబాను విశ్వసించే వారు ఆయనను పూజలతో పూజించడమే కాకుండా ఆయన ఆశీస్సులు పొందేందుకు ఉపవాసం కూడా ఉంటారు. సాయిబాబాను హృదయపూర్వకంగా ఆరాధిస్తే తన భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తాడని విశ్వాసం. ఎవరైనా షిర్డీ సాయిబాబాను మనస్ఫూర్తిగా ఆరాధిస్తే, ఆయనను స్మరిస్తే, సాయిబాబా తమ జీవితంలో ఆనందాన్ని నింపుతాడని నమ్మకం. గురువారం రోజున చేసే పూజ విధానం .. ప్రాముఖ్యతను ఈ రోజు తెలుసుకుందాం.షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు. విశ్వాసాల ప్రకారం, సాయిబాబా తనను పూర్తి విశ్వాసంతో పూజించే భక్తులకు ఎటువంటి కష్టము ఎదురైనా వాటిని తొలగిస్తాడని విశ్వాసం.



### సాయి పూజ విధానం

సాయిని పూజించాలంటే ముందుగా గురువారం బ్రహ్మ ముహూర్తంలో మేల్కొని.. అభ్యంగ స్నానమాచరించాలి.

వాస్తు శాస్త్రం ప్రకారం ఇల్లు ఎలా ఉండాలి, ఏ దిశలో ఏమి ఉండాలి? పూర్తి వివరాలు మీ కోసం..

స్నానం చేసిన తర్వాత సాయిబాబాను ధ్యానించాలి. గురువారం ఉపవాస దీక్షను చేపట్టాలి.

శరీరం, మనస్సు స్వచ్ఛంగా ఉండేలా చూసుకుని సాయిబాబా విగ్రహం లేదా చిత్రపటం ప్రతిష్టించి.. దానిపై గంగాజలం చల్లండి.

విగ్రహంపై పసుపు రంగు వస్త్రాన్ని ఖచ్చితంగా ఉంచాలి. సాయిబాబా విగ్రహానికి కుంకుమ, పూలు, అక్షతలు కూడా సమర్పించాలి.

పళ్ళెంలో అగరబత్తులు, నెయ్యి వేసి సాయిబాబాకు హారతినివ్వాలి.

ముఖ్యంగా విగ్రహానికి పసుపు పుష్పాలను సమర్పించండి. అనంతరం అక్షత, పసుపు పువ్వులను చేతిలోకి తీసుకుని బాబా కథను వినండి.

సాయిబాబా పూజకు పసుపు రంగు శుభప్రదంగా పరిగణించబడుతుంది. అందుకే బాబాకు పసుపు మిఠాయిలను మాత్రమే సమర్పించండి.

పూజ అనంతరం నైవేద్యం పెట్టిన మిఠాయి ప్రసాదాన్ని అందరికీ పంచండి. మీరు దానం చేయగలిగితే, మీ సామర్థ్యం మేరకు ఆపన్నులకు దానం చేయండి.

సాయిబాబా ఉపవాసం ఎప్పుడు ఆచరిస్తారు?

సాయిబాబా వ్రతాన్ని ఆచరించడానికి గురువారం అత్యంత విశిష్టత కలిగిన రోజు. బాబా భక్తులు ఈ రోజున ఉపవాసం ప్రారంభించి నియమ నిబంధనల ప్రకారం పూజలు చేయాలి. కనీసం 9 గురువారాలు ఉపవాసం పాటించాలి. ఉపవాస సమయంలో పండ్లు తినడం మంచిది. ఉపవాసం ప్రారంభించేటప్పుడు 5, 7, 9, 11 లేదా 21 వారాలు ఉపవాసం ఉంటానని చెప్పాలి.

గురువారం రోజున ఉపవాసం ఉన్నవారు ఈ రోజున పేదలకు ఆహారాన్ని అందించాలి. శక్తిమేరకు దానం చేయాలి. పేదలకు సేవ చేసిన వారి పట్ల సాయిబాబా చాలా సంతోషిస్తారు.

సాయిబాబా ఉపవాసం చేసే విధానం

గురువారం సాయిబాబా ఉపవాసం దీక్ష సంకల్పించాలి. బాబాను నిర్మల హృదయంతో పూజిస్తేనే గురువారం వ్రతం చేసిన ఫలితం లభిస్తుంది.చిన్నపిల్లలు, వృద్ధులు లేదా స్త్రీలు ఎవరైనా సరే ఉపవాసాన్ని ఆచరించవచ్చు కానీ ఉపవాసాల సంఖ్య 9 గురువారాలు ఉండాలి.బాబా ఉపవాస సమయంలో మనశ్శాంతి కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఇతరులపై పగ పెంచుకోకుండా ప్రయత్నించండి.లేకపోతే పూజ ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

కఠిన ఉపవాస దీక్ష బాబా మెచ్చరు. కనుక మీ సామర్థ్యాన్ని బట్టి ఈ ఉపవాసాన్ని పాటించవచ్చు. ఒక పూట భోజనం లేదా పండ్లు, అల్పాహారం కూడా తీసుకోవచ్చు.

ఏవైనా అనుకోని కారణాల వల్ల మీరు గురువారం ఉపవాసం మిస్ అయితే లేదా అలా చేయలేకపోతే.. ఆ గురువారం లెక్కించవద్దు. నెక్స్ట్ గురువారం ఉపవాసం కొనసాగించండి.

ఉపవాస సమయంలో సాయిబాబాకు ప్రసాదం సమర్పించిన తర్వాత, దానిని ఇతరులకు పంచాలి.స్త్రీలు ఉపవాస సమయంలో రుతుక్రమం మొదలైన సమస్యలను ఎదుర్కొంటే లేదా కొన్ని కారణాల వల్ల ఉపవాసం చేయలేకపోతే, వారు ఇతర గురువారాల్లో కూడా ఉపవాసం ఉండవచ్చు.

బాబా ఉపవాసం చేస్తున్న సమయంలో బాబా సచ్చరిత వంటి పుస్తకాలను 5, 11 లేదా 21 పుస్తకాలను బంధువులకు లేదా పొరుగువారికి ఇవ్వవచ్చు. ఇలా చేయడం వలన ఉద్యాపనను పూర్తి అవుతుంది.

ఆఖరి రోజున ఉపవాస సమయంలో ఉపవాసం ఉండే వ్యక్తి పేదలకు అన్నదానం చేయాలి.

ఉపవాస సమయంలో సాయిబాబా ఆలయాన్ని సందర్శించి దీపం వెలిగించండి.

ఉపవాస సమయంలో మీరు టీ, పండ్లు మొదలైన వాటిని కూడా తీసుకోవచ్చు.

సాయి వ్రతం సమయంలో చేయకూడని తప్పులు

సాయిబాబాకు ఉపవాస చేసే సమయంలో ఎవరితోనూ అనుచితంగా ప్రవర్తించకండి.

సాయిబాబాను పూజించేటప్పుడు గొప్పను ప్రదర్శించవద్దు. లేదా ఎక్కువ నైవేద్యాలు పెట్టకూడదు.

సాయిబాబాకి ప్రసాదం అందించిన తర్వాత, మరుసటి రోజు ఆ ప్రసాదాన్ని ఎప్పుడూ భద్రపరచకండి.ాయిబాబా కు నైవేద్యంగా పెట్టిన తర్వాత మిగిలిపోయిన ప్రసాదాన్ని ఎప్పుడూ విసిరివేయకూడదు. అందుకు బదులుగా ఆ ప్రసాదాన్ని ఆవులకు, కుక్కలకు లేదా ఇతర జీవులకు పంచండి.

షిర్డీ సాయిబాబాను పూజించేటప్పుడు ఈ విషయాలను గుర్తుంచుకోండి.. లేకపోతే మీరు బాబాను పూజించినా పూర్తి పుణ్యాన్ని పొందలేరు.

# రాశిఫలాలు




**మేషం**
మానసిక ఆనందం లభిస్తుంది. గతంలో వాయిదా వేయబడిన పనులు పూర్తవుతాయి. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. వృత్తిరీత్యా అభివృద్ధిని సాధిస్తారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. కొన్ని జఠిలమైన సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

**వృషభం**
శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. దూర బంధువులతో కలుస్తారు. తద్వారా లాభాలు ఉంటాయి. విదేశయాన ప్రయత్నాలు సంపూర్ణంగా నెరవేర్చుకుంటారు. ఆకస్మిక ధనలాభయోగం ఉంటుంది. అన్ని విషయాల్లో విజయాన్ని సాధిస్తారు.

**మిథునం**
మనస్సు చంచలంగా ఉంటుంది. బంధు, మిత్రులతో విరోధంఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అకాల భోజనం వల్ల అనారోగ్య బాధలను అనుభవిస్తారు. ఆకస్మిక కలహాలకు అవకాశం ఉంటుంది. చెడు సహవాసానికి దూరంగా ఉండటానికి ప్రయత్నించాలి.

**కర్కాటకం**
ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశాలు ఉంటాయి. ఏ విషయంలోనూ స్థిర నిర్ణయాలు తీసుకోలేకపోతారు. అనుకోని ఆపదల్లో చిక్కుకోకుండా గౌరవ, మర్యాదలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్త పడటం మంచిది. వృత్తి, ఉద్యోగరంగాల్లో ఆలస్యంగా అభివృద్ధి ఉంటుంది.

**సింహం**
విదేశయాన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. అనారోగ్య బాధలు అధికమవుతాయి. ఆకస్మిక ధననష్టం ఏర్పడే అవకాశం ఉంటుంది. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తవహించడం మంచిది. అనవసర వ్యయప్రయాసలు ఉంటాయి. ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు.

**కన్య**
బంధు, మిత్రులతో కలుస్తారు. నూతన గృహనిర్మాణ ప్రయత్నం చేస్తారు. ఆకస్మిక ధనలాభంతో రుణబాధలు తొలగిపోతాయి. కుటుంబ సౌఖ్యం ఉంటుంది. శత్రుబాధలు దూరమవుతాయి. దీర్ఘకాలిక సమస్యలు తొలగిపోతాయి. ఆరోగ్యం బాగుంటుంది.

**తుల**
గౌరవ మర్యాదలకు లోపం ఉండదు. అనవసర వ్యయప్రయాసలు ఉంటాయి. వృథా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. మానసిక ఆందోళనతోనే కాలం గడుపవలసి వస్తుంది. బంధుమిత్రులతో వైరం ఏర్పడకుండా జాగ్రత్తవహించాలి. శారీరకంగా బలహీనులవుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం**
మీ మంచి ప్రవర్తనను ఇతరులు ఆదర్శంగా తీసుకుంటారు. ప్రయత్న కార్యాలన్నింటిలో విజయం సాధిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకుంటారు. కళల్లో ఆసక్తి పెరుగుతుంది. నూతన వస్తు, వస్త్ర, ఆభరణాలను పొందుతారు.


**ధనుస్సు**
రుణప్రయత్నాలు సులభంగా ఫలిస్తాయి. కుటుంబంలో అనారోగ్య బాధలు ఉంటాయి. బంధు, మిత్రులతో వైరం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. వ్యవహారంలో ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉంది. చేసే పనులలో ఇబ్బందులు వస్తాయి.


**మకరం**
అనుకూల స్థానచలనం కలిగే అవకాశాలు ఉన్నాయి. గృహంలో మార్పును కోరుకుంటారు. ఇతరుల విమర్శలకు లోనవుతారు. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేరు. ఆకస్మిక ధనవ్యయం అయ్యే అవకాశం. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. రుణప్రయత్నాలు చేస్తారు.

**కుంభం**
స్థిరాస్తుల విషయంలో జాగ్రత్తగా ఉండటం మంచిది. ఒక అద్భుత అవకాశాన్ని కోల్పోతారు. నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. ప్రయాణాల వల్ల లాభాన్ని పొందుతారు. తలచిన కార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. నూతనకార్యాలు వాయిదా వేసుకోకతప్పదు.

**మీనం**
కుటుంబంలో సుఖ, సంతోషాలు ఉంటాయి. ధనధాన్యాభివృద్ధి ఉంటుంది. విద్యార్థులు విజయాన్ని సాధిస్తారు. ప్రయత్నకార్యాలు ఫలిస్తాయి. గృహంలో జరిగే మార్పులు సంతృప్తినిస్తాయి. బంధు, మిత్రులతో కలుస్తారు. ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి.

# బద్రినాథ్ రహస్యాలేంటో తెలుసా... ఈ గుడిని
# 6 నెలల పాటు ఎందుకని మూసేస్తారంటే...





హిందూ మతాన్ని విశ్వసించే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక్కసారైనా ఛార్‌ధామ్ యాత్రను చేయాలని కోరుకుంటారు. ఇప్పటికే ఏప్రిల్ మాసంలో ఈ యాత్రకు వేలాది మంది భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ చార్‌ధామ్ యాత్రలోని పవిత్ర పుణ్యక్షేత్రాలలో బద్రినాథ్ ఒకటి. హిందూ పురాణాల ప్రకారం, శ్రీ మహా విష్ణువుకు సంబంధించిన ప్రధాన ప్రదేశం. బద్రినాథ్ విష్ణువుకు సంబంధించిన 24 అవతారాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇందులో నర, నారాయణు ఋషులే నివాసం ఉండేవారు. హిందూ మత విశ్వాసాల ప్రకారం, నారాయణుడు ఈ ప్రాంతంలో నరునితో కలిసి తపస్సు చేశాడు. ఇదిలా ఉండగా బద్రినాథ్ ఆలయానికి సంబంధించిన ఎన్నో విశేషాలు.. వింతలు..రహస్యాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం...

### మూడు ప్రధాన ద్వారాలు తెరచుకోవాలంటే...

ఈ ఏడాది బద్రినాథ్ ఆలయ తలుపులు 27 ఏప్రిల్ 2023న తెరవనున్నారు. సాధారణంగా ఏ గుడి తలుపులైనా తాళపు చెవితో తెరుస్తారు. కానీ బద్రినాథ్ ఆలయ తలుపులు మాత్రం మూడు తాళాల ద్వారా తెరవబడుతుంది. ఇందులో మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. ఈ మూడు కీలు ముగ్గురు వేర్వేరు వ్యక్తుల దగ్గర ఉంటాయి. స్థానికుల సమాచారం మేరకు.. ఒక తాళపు చెవి తెహ్రీ రాజ్ కుటుంబ పూజారి దగ్గర ఉంటుంది. మరో కీ బద్రినాథ్ ధామ్ మెహతార్ వద్ద ఉంటుంది. ఇంకో తాళపు చెవి హక్ భండారీ ప్రజల దగ్గర ఉంటుంది. ఈ గుడి తలుపులను కేవలం ఒక తాళపు చెవితో తెరవలేరు. మూడు తాళపు చెవులు ఉంటేనే ఈ బద్రినాథ్ ఆలయ తలుపులు తెరచుకుంటాయి.

### నెయ్యి చెక్కు చెదరకుండా ఉంటే...

బద్రినాథ్ ఆలయ తలుపులు మూసివేయడానికి ముందు శ్రీ మహా విష్ణువు విగ్రహానికి నెయ్యి పూస్తారు. అనంతరం ఆరు నెలల తర్వాత ఈ ఆలయ తలుపు తెరిచినప్పుడు పండితులు మాత్రమే ముందుగా గుడిలోకి ప్రవేశిస్తారు. అప్పుడు విగ్రహానికి పూసిన నెయ్యి చెక్కు చెదరకుండా ఉండిపోతే దేశం సుభిక్షంగా ఉంటుందని నమ్ముతారు. మరోవైపు నెయ్యి తక్కువగా లేదా పొడిగా ఉంటే దేశంలో అధిక వర్షపాతం సంభవిస్తుందనడానికి సంకేతంగా భావిస్తారు.ప్రతి సంవత్సరం బద్రినాథ్ ఆలయంతో సహా కేధారనాథ్, గంగోత్రి, యమునోత్రి ఆలయాల తలుపులు ఆరు నెలల పాటు భక్తుల దర్శనానికి నోచుకోకుండా మూసివేయబడతాయి. హిందూ మత విశ్వాసాల ప్రకారం, బద్రీనాథ్ విశ్వంలోని ఎనిమిదో వైకుంఠంగా పిలువబడుతుంది. ఇక్కడ శ్రీ మాహా విష్ణువు 6 నెలలు నిద్రపోతారు. మరో నెలలు మాత్రమే మేల్కొని ఉంటారు. అంతేకాదు శీతాకాలంలో విపరీతంగా మంచు కురవడం వల్ల ఈ ఆలయ తలుపులు మూసివేయబడతాయి.

### బద్రినాథ్ యాత్ర వల్ల కలిగే ప్రయోజనాలు..

బద్రినాథ్ ఆలయం ఉత్తరాంచల్‌లోని అలకానంద నది ఒడ్డున నర, నారాయణ అనే రెండు పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ నర-నారాయణ విగ్రహాల్ని పూజిస్తారు. ఈ ఆలయంలో శ్రీ హరి విగ్రహం చతుర్భుజ ధ్యానంలో కూర్చున్న శాలిగ్రామ రాతితో చేయబడింది. ఇక్కడికొచ్చిన వారు తమ మనసులో ఏం కోరుకున్న అది కచ్చితంగా నెరవేరుతుందని నమ్ముతారు. బద్రినాథ్ ఆలయాన్ని సందర్శించే భక్తులపై విష్ణువు, లక్ష్మీదేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని నమ్ముతారు. ఛార్‌ధామ్ యాత్రలో బద్రినాథ్ థామ్ యాత్ర కూడా చాలా ముఖ్యమైనది. ఇది విష్ణు నివాసమే కాదు.. ఇక్కడ విష్ణువుతో పాటు లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందొచ్చు.